అక్షర విజేత
రిపోర్టర్లు కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
7702866885



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు: 7702866885, 9059324231



ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :108 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ గురువారం 12 ఫిబ్రవరి 2026


## వైసీపీ కుట్రల పట్ల టీడీపీ,జనసేన,బీజేపీ

# అప్రమత్తంగా ఉండాలి

### మూడు పార్టీలకు పవన్ కల్యాణ్ సూచన

-చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం

-వైసీపీ కుట్రల పట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అప్రమత్తంగా ఉండాలని పవన్ సూచన

-హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని వైసీపీ చూస్తోందని ఆరోపణ

2

వైసీపీపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరైన 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రసంగిస్తుండగా 11 నిమిషాల పాటు నిరసన తెలిపి వాకౌట్ చేశారు.అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం కమిటీ హాలులో చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, వైసీపీ కుట్రల పట్ల కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు



## బాబ్రీ నిర్మాణం ఎన్నటికీ జరగదు..

### -యూపీ సీఎం యోగి

-ఖయామత్ వరకు వేచి చూసినా ఉపయోగంలేదన్న సీఎం

-అయోధ్య రామాలయంపై చెప్పింది చెప్పినట్టే చేసి చూపించామని వ్యాఖ్య

-భారతదేశంలో సనాతన ధర్మం ఇమిడిపోయిందన్న యూపీ సీఎం



2

### మావోయిస్టు పేరుతో

# బెదిరింపు లేఖ...

### స్పందించిన కందుల దుర్గేశ్

-ఎవరో ఉద్దేశపూర్వకంగా రాసి ఉంటారని మంత్రి అనుమానం

-తన కుటుంబం ఆందోళన చెందుతోందన్న కందుల దుర్గేశ్

శాఖాపరంగా, వ్యక్తిగతంగా ఎక్కడా తప్పు చేయలేదన్న మంత్రి

మావోయిస్టుల పేరుతో వచ్చిన బెదిరింపు లేఖపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ స్పందించారు. ఈ బెదిరింపు లేఖతో తన కుటుంబం ఆందోళన చెందుతోందని ఆయన అన్నారు. మావోయిస్టులు బెదిరింపు లేఖ రాసేంత ఏమీ లేదని అన్నారు. ఎవరో ఉద్దేశపూర్వకంగా ఈ లేఖ రాసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. తన పర్యాటక శాఖ చాలా చిన్నదని గుర్తు చేశారు

2



# భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

### : కేంద్రంపై రాహుల్ గాంధీ ఫైర్



5



## ప్రభుత్వ విజయాలను

# ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎన్డీఏ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం చంద్రబాబు సమావేశం

-20 నెలల పాలనలో సాధించిన విజయాలను వివరించిన సీఎం

-విధ్వంసం నుంచి వికాసం వైపు పురోగతి సాధించామన్న చంద్రబాబు

- 60 ప్రధాన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల జాబితా విడుదల

2

ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాల తొలిరోజున అసెంబ్లీ కమిటీ హాలులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. గడిచిన 20 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన విజయాలను, చేపట్టిన అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు పురోగమిస్తోందని, ప్రతి రంగంలోనూ వృద్ధి నమోదైందని తెలిపారు. ప్రజావసరాలను గుర్తించి నిర్ణయాలు తీసుకుంటూ అతి తక్కువ కాలంలోనే ప్రజలు మెచ్చే పాలన అందించామని చంద్రబాబు అన్నారు. ప్రతి ఎమ్మెల్యే, మంత్రి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు.

ఈ సందర్భంగా, 20 నెలల కాలంలో ప్రభుత్వం చేపట్టిన 60 ప్రధాన కార్యక్రమాలు, సాధించిన విజయాల జాబితాను సీఎం వివరించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:

## రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ గాడిన పడింది

### - గవర్నర్ అబ్దుల్ నజీర్

ఉభయ సభలను ఉద్దేశించి బడ్జెట్ సమావేశాల తొలిరోజు ప్రసంగం

రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.17.62 లక్షల కోట్లకు చేరిందని వెల్లడి

తలసరి ఆదాయం రూ.2.95 లక్షలకు పెరిగిందని స్పష్టీకరణ

గత ప్రభుత్వ పాలనపై 7 శ్వేతపత్రాలు విడుదల చేశామని వెల్లడి



5

## ఐక్యంగా ఉంటేనే గుజరాత్ తరహాలో

# అభివృద్ధి సాధ్యం

ప్రభుత్వ విజయాలను ఎమ్మెల్యేలు ఓన్ చేసుకోవాలని, సభకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశం

కేంద్రం సహకారంతోనే పోలవరం, అమరావతి, స్టీల్ ప్లాంట్ వంటివి గాడిన పడ్డాయని వెల్లడి

విభేదాలుంటే అంతర్గతంగా చర్చిద్దామని పవన్ పిలుపు



2

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి మరో 15 ఏళ్ల పాటు ఐక్యంగా, బలంగా కొనసాగాలని, అప్పుడే గుజరాత్ తరహాలో సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఎన్నికల సమయంలో ప్రజల ముందు ఏ స్ఫూర్తితో నిలబడ్డామో, అదే ఐక్యతను భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఉద్దేశించి ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. గడిచిన 20 నెలల్లో కూటమి నాయకత్వంలో ఎక్కడా విభేదాలు రాకపోవడం శుభపరిణామమని, ఇదే ఐక్యతతో పనిచేసి ఎమ్మెల్యేలు ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.


# గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారు

### -: షర్మిల ఫైర్

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను పూర్తిగా విస్మరించిందని ఆరోపణ

పోలవరం ఎత్తు తగ్గించి, ఆరోగ్యశ్రీని చంపేస్తున్నారని ప్రభుత్వంపై విమర్శలు

ప్రతిపక్ష నేతగా జగన్ విఫలమయ్యారని, దమ్ముంటే రాజీనామా చేయాలని డిమాండ్



2

# ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాల తొలిరోజున అసెంబ్లీ కమిటీ హాలులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. గడిచిన 20 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన విజయాలను, చేపట్టిన అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు పురోగమిస్తోందని, ప్రతి రంగంలోనూ వృద్ధి నమోదైందని తెలిపారు. ప్రజావసరాలను గుర్తించి నిర్ణయాలు తీసుకుంటూ అతి తక్కువ కాలంలోనే ప్రజలు మెచ్చే పాలన అందించామని చంద్రబాబు అన్నారు. ప్రతి ఎమ్మెల్యే, మంత్రి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు.

ఈ సందర్భంగా, 20 నెలల కాలంలో ప్రభుత్వం చేపట్టిన 60 ప్రధాన కార్యక్రమాలు, సాధించిన విజయాల జాబితాను సీఎం వివరించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:

1. తల్లికి వందనం: రూ.10,090 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ. 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం.
2. స్త్రీ శక్తి: 43.51 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు. రూ.1,532 కోట్లు ఖర్చు.
3. దీపం 2 పథకం: 1.08 కోట్ల కుటుంబాలకు ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్ల పంపిణీ. ఇప్పటికి 3.64 కోట్ల సిలిండర్లు అందజేత, రూ.2,891 కోట్లు వ్యయం.
4. అన్నదాత సుఖీభవ: 46.86 లక్షల మంది రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున సాయం. రెండు విడతల్లో రూ.6,310 కోట్లు జమ.
5. ఎన్టీఆర్ భరోసా: నెలకు 63 లక్షల మందికి పింఛన్లు. ఇప్పటికి రూ.58,654 కోట్లు వ్యయం.
6. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం.
7. మత్స్యకార భరోసా: ఏడాదికి రూ.20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు.
8. నేతన్నలకు ఉచిత విద్యుత్: మరమగ్గాలకు 500, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. లక్షకు పైగా కుటుంబాలకు లబ్ధి.
9. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15,000 సాయం. రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ధి.
10. అన్న క్యాంటీన్లు: 113 నియోజకవర్గాల్లో 205 క్యాంటిన్ల ద్వారా 7.50 కోట్ల భోజనాలు.
11. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు, స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్.
12. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ, అన్ని వర్గాలకు సమన్యాయం.
13. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం.
14. ఇమామ్‌లకు నెలకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 గౌరవ వేతనం.
15. అర్చకులకు వేతనం రూ.15,000కు పెంపు. నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000, జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం.
16. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టుల భర్తీకి తొలి సంతకం.
17. 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి. స్టైఫండ్ రూ.12,500కు పెంపు.
18. రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు.
19. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు. బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు.
20. ప్రతీ నెలా 3వ శనివారం 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'. చెత్తపన్ను రద్దు.
21. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు, రూ.3,000 కోట్లతో నూతన రహదారులు.
22. కొత్తగా 25 పారిశ్రామిక పాలసీలు, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు.
23. విశాఖ సీఐఐ సమ్మిట్‌లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలకు ఒప్పందాలు.
24. 14 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.74 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం, 8.36 లక్షల ఉద్యోగాలు.
25. విశాఖలో రూ.1.25 లక్షల కోట్లతో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు.
26. అమరావతిలో క్వాంటం వ్యాలీ భవనాలకు శంకుస్థాపన. విశాఖలో టీసీఎస్ ప్రారంభం.
27. కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన.
28. తిరుమల సహా ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు.
29. విశాఖలో యోగాంధ్ర, కర్నూలులో సూపర్ జీఎస్టీ సభ విజయవంతం.
30. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు, పేదలకు అదనంగా 110 వైద్య విద్య సీట్లు.
31. గ్రామ సభల ద్వారా 3 వేల పనులకు శ్రీకారం, పంచాయతీలకు నిధుల విడుదల, అమరజీవి జలధార పథకం.
32. విద్యా వ్యవస్థలో మార్పులు, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం.
33. గేట్స్ ఫౌండేషన్, టాటాలతో సంజీవని ప్రాజెక్టు, యూనివర్సల్ హెల్త్ పాలసీ ప్రతిపాదన.
34. విద్యుత్ చార్జీల పెంపు లేదని ప్రకటన, ట్రూ అప్ భారాన్ని భరిస్తున్న ప్రభుత్వం.
35. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్ 11.28 శాతానికి చేరిక.
36. పేదలకు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తుల స్వీకరణ, 3 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు.
37. ఉచిత ఇసుక పథకం అమలు, నాలా యాక్ట్ రద్దు.
38. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్.
39. తగ్గిన క్రైమ్ రేట్, గంజాయి-డ్రగ్స్ అరికట్టేందుకు ఈగల్ టాస్క్ ఫోర్స్.
40. మన మిత్ర ద్వారా వాట్సప్ గవర్నెన్స్‌తో 921 సేవలు.
41. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధికి కార్యాచరణ.
42. పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి చోటు, రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఆస్కారం.
43. విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనుల ప్రారంభం.
44. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440 కోట్ల కేంద్ర సాయం.
45. 90 కేంద్ర పథకాల పునరుద్ధరణ, నిధుల సద్వినియోగం.
46. రాష్ట్రానికి రూ.1 లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే, రైల్వే ప్రాజెక్టులు.
47. కొత్తగా రెండు జిల్లాల ఏర్పాటుతో మొత్తం 28 జిల్లాలు.
48. మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ.
49. రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ, 24 గంటల్లో రైతులకు రూ.8,120 కోట్లు జమ.
50. మార్కెట్ ఇంటర్వెన్షన్‌తో వివిధ పంటలకు రూ.1,100 కోట్లకు పైగా సాయం.
51. సమర్థ నీటి నిర్వహణతో 6.08 మీటర్లకు పెరిగిన భూగర్భ జలాలు.
52. సాగునీటి ప్రాజెక్టులకు 20 నెలల్లో రూ.23,793 కోట్ల ఖర్చు.
53. హంద్రీనీవా పనులు పూర్తి చేసి సీమకు 43 టీఎంసీల తరలింపు.
54. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.571 కోట్లు వ్యయం.
55. శరవేగంగా పోలవరం నిర్మాణం, 2027 పుష్కరాలకు ప్రారంభం.
56. తుంగభద్ర గేట్ల మరమ్మతులకు ఏపీ వాటాగా రూ.55 కోట్లు.
57. రూ.610 కోట్లతో వివిధ ప్రాజెక్టుల మరమ్మతులు, రూ.878 కోట్లతో కాలువల నిర్వహణ.
58. 6,047 సాగునీటి సంఘాలకు ఎన్నికలు.
59. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రం మీదుగా 3 హై స్పీడ్ రైల్ కారిడార్లు.
60. ఆర్థిక కష్టాలు ఉన్నా ప్రభుత్వ ఉద్యోగులకు సంక్షేమ ఫలాలు.

# ఐక్యంగా ఉంటేనే గుజరాత్ తరహాలో అభివృద్ధి సాధ్యమని స్పష్టం

ఎన్నికల నాటి కంటే ఇప్పుడు కూటమిపై ప్రజా మద్దతు మరింత పెరిగిందని చంద్రబాబు అన్నారు. "గుజరాత్‌లో బీజేపీ వరుసగా ఐదుసార్లు గెలిచి అధికారంలో ఉంది. ఒకే ప్రభుత్వం సుదీర్ఘకాలం కొనసాగడం వల్లే అక్కడ అభివృద్ధి సాధ్యమైంది. మన రాష్ట్రంలోనూ అదే జరగాలి. మరో 15 ఏళ్ల పాటు మూడు పార్టీలు ఐక్యంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి రావాలి. అప్పుడే శాశ్వతంగా రాజకీయాల్లో నిలబడగలం" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

**ఎమ్మెల్యేలకు స్పష్టమైన ఆదేశాలు**

ఈ సందర్భంగా శాసనసభ్యులకు ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. "అసెంబ్లీ సమావేశాలను ప్రతి సభ్యుడు సీరియస్‌గా తీసుకోవాలి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అందరూ సభలోనే ఉండాలి. నేను కూడా సభను పూర్తిగా ఫాలో అవుతాను. సభలో సబ్జెక్టులపై అర్థవంతమైన చర్చలు జరగాలి. ఎదుటివారు తిట్టారని మనం కూడా బూతులు తిట్టకూడదు. ప్రజామోదయోగ్యంగా సభను నడుపుదాం" అని అన్నారు. త్వరలోనే జిల్లాల వారీగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లు, ఎస్పీలతో ఉమ్మడి సమావేశాలు నిర్వహించి, నియోజకవర్గాల్లో పెండింగ్ పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

**విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం తన పాలసీనే మార్చుకుంది**

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం వల్లే రాష్ట్రం వేగంగా కోలుకుంటోందని చంద్రబాబు వివరించారు. "వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెట్టామంటే దానికి కేంద్రం చేయూతే కారణం. అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్రం నిధులు ఇవ్వకపోయి ఉంటే అవి ముందుకు కదిలేవి కావు. 2027 జూన్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తున్నామంటే అది కేంద్రం సాయంతోనే. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టేందుకు కేంద్రం తన పాలసీనే మార్చుకుంది. ఫలితంగా, మొదటిసారిగా స్టీల్ ప్లాంట్ ఒక్క నెలలో రూ.54 కోట్ల లాభాలు సాధించింది. సూపర్ సిక్స్‌తో సహా అన్ని పథకాలు అమలు చేస్తున్నామంటే దాని వెనుక కేంద్రం అండ ఉంది. ఈ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి ఎమ్మెల్యే ఓన్ చేసుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కూటమి నేతలు ఎదుర్కొన్న అణచివేతను చంద్రబాబు గుర్తుచేశారు. పవన్ కల్యాణ్‌ను విశాఖలో హోటల్ గదికే పరిమితం చేయడం, తన అరెస్టు సమయంలో ఆయనకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం వంటి ఘటనలను ప్రస్తావించారు. అలాంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఐక్యంగా నిలబడి గెలిచామని, ఈ స్ఫూర్తిని ఎప్పటికీ మరువకూడదని హితవు పలికారు.

**కూటమి ధర్మానికి కట్టుబడి ఉందాం: పవన్ కల్యాణ్**

ముఖ్యమంత్రి అభిప్రాయంతో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పూర్తిగా ఏకీభవించారు. గత 20 నెలలుగా ఐక్యంగా పనిచేసి, వైసీపీ ఐదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి ప్రగతి బాట పట్టిస్తున్నామని అన్నారు. "రాష్ట్రాభివృద్ధి కోసం మరో 15 ఏళ్లు కూటమి కలిసి ఉంటుంది. ఐక్యంగా ముందుకు వెళ్తుంది. ఎన్నికల్లో ఏ స్ఫూర్తితో పనిచేశామో, అదే స్ఫూర్తి భవిష్యత్తులోనూ అవసరం. పార్టీల మధ్య ఏవైనా భిన్నాభిప్రాయాలు ఉంటే, వాటిని అంతర్గతంగా కూర్చుని పరిష్కరించుకోవాలి. ప్రతి ఒక్కరూ కూటమి ధర్మానికి కట్టుబడి పనిచేయాలి" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# గోనెగండ్ల మండల ఎంపీడీఓ ను కలిసిన టి. ఆంజనేయ

ఎమ్మిగనూరు ఫిబ్రవరి 11

మర్యాద పూర్వకంగా కలిసిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ టి.అంజినయ్య.ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఐ హెచ్ ఆర్ ఎఫ్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ టి. అంజినయ్య, కర్నూలు జిల్లా గోనెగండ్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఎంపీడీవో మణిమం జరి ని కలిసి మండల అభివృద్ధిపై చర్చించడం జరిగింది. ఈ భేటీలో ముఖ్యంగా మండల పరిధిలోని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు,మౌలిక సదుపాయాల కల్పన మరియు ప్రభుత్వ పథకాల అమలు తీరు గురించి టి.అంజినయ్య ఎంపీడీఓను అడిగితెలుసుకున్నారు.అభివృద్ధి పనుల్లో పారదర్శకత ఉండాలని,సామాన్య ప్రజలకు మరియు పేదలకు అందాల్సిన ప్రభుత్వ ఫలాలు సక్రమంగా అందేలా చూడాలని ఆయన కోరారు.గోనెగండ్ల మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న తాగునీరు,రహదారులు మరియు పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఐ.హెచ్.ఆర్.ఎఫ్ ఒక స్వచ్ఛంద సంస్థగా పనిచేస్తూ,ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి మరియు మానవ హక్కుల పరిరక్షణకు తోడ్పడుతోంది.




# వైసీపీ కుట్రల పట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అప్రమత్తంగా ఉండాలి

.వైసీపీ హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆరోపించారు. దక్షిణ భారతదేశంలో ప్రతి ఒక్కరూ హిందూమతాన్ని గౌరవిస్తారని అన్నారు. మన ప్రభుత్వంపై జగన్, ఆయన పార్టీ చేసే కుట్రలను గుర్తించాలని అన్నారు.అనంతరం, పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, సభలో ఎంతసేపు మాట్లాడామనే దానికంటే అవసరమైన విషయం ఎంత మాట్లాడామనేది ముఖ్యమని అన్నారు. దావోస్‌లో ముఖ్యమంత్రి, తాను ప్రతి సంస్థపై ముందస్తుగా కసరత్తు చేసినట్లు చెప్పారు. అందుకే తమను కలిసిన ప్రతి సంస్థకు ముఖ్యమంత్రి క్లుప్తంగా ఏడు నిమిషాల్లోనే విషయం చెప్పి ముగించేవారని గుర్తు చేసుకున్నారు. అందుకే తక్కువ సమయంలో ఎక్కువమంది పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి కలవగలిగారని అన్నారు. శాసనసభలో కూడా సభ్యులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

# మావోయిస్టు పేరుతో బెదిరింపు లేఖ...

.వ్యక్తిగతంగా, శాఖాపరంగానూ తాము ఎక్కడా తప్పు చేయలేదని మంత్రి పేర్కొన్నారు. అందుకే ఎవరో కావాలని లేఖలు రాసినట్లుగా అర్థమవుతోందని పేర్కొన్నారు. తనకు వచ్చిన బెదిరింపు లేఖలపై విచారణ కొనసాగుతోందని అన్నారు. కాగా, కందుల దుర్గేశ్ సహా నలుగురు ఏపీ మంత్రులకు మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖ వచ్చిన విషయం తెలిసిందే. అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్, కొల్లు రవీంద్రలకు కూడా బెదిరింపు లేఖలు వచ్చాయి.

# బాబ్రీ నిర్మాణం ఎన్నటికీ జరగదు..

బాబ్రీ మసీదు నిర్మాణం ఇక ముగిసిన కథేనని, మసీదు పునర్నిర్మాణం ఎన్నటికీ జరగదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తేల్చిచెప్పారు. అలాంటి ఆశలు ఎవరికైనా ఉంటే తుడిచేసుకోవాలని హితవు పలికారు. ఖయామత్ (ప్రపంచం అంతమయ్యే రోజు) వచ్చే వరకూ ఎదురుచూసినా సరే వారి కలలు కల్లలుగానే మిగిలిపోతాయని స్పష్టం చేశారు. ఆ రోజు కోసం ఎదురుచూసేవారు అలాగే కుళ్ళిపోతారని, కానీ అలాంటి రోజు ఎప్పటికీ రాదని ఎద్దేవా చేశారు. అయోధ్యలో రామమందిరం నిర్మిస్తామని చెప్పాం.. చెప్పినట్లుగానే అదే చోట రాముడి గుడి కట్టామని యోగి గుర్తుచేశారు. భారతదేశ సంస్కృతీ సంప్రదాయాలు, సనాతన ధర్మం ఎన్నటికీ నిలిచి ఉంటాయని చెప్పారు. భారత్ లో సనాతన ధర్మం కలగలిసిపోయిందని, వాటిని వేరు చేయాలన్న ప్రయత్నం ఎన్నటికీ నెరవేరదని అన్నారు. దేశంలో కాషాయ జెండా రెపరెపలు కొనసాగుతూనే ఉంటాయని, దేశ గౌరవాన్ని అది ఇనుమడిస్తుందని యోగి పేర్కొన్నారు. అయోధ్య రామాలయంలో ప్రధాని నరేంద్ర మోదీ కాషాయ జెండా ఎగరవేయడం సనాతన ధర్మానికి ప్రతీక అని కొనియాడారు. ఈ సందర్భంగా అవకాశవాదుల గురించి యోగి తన ప్రసంగంలో ప్రస్తావించారు. కొందరికి కష్టాల్లోనే రాముడు గుర్తుకు వస్తాడని, వారిని ఆ రాముడు కూడా మర్చిపోతాడని ఎద్దేవా చేశారు. ఉత్తరప్రదేశ్ లో 2017 నాటి కల్లోల పరిస్థితులను ప్రస్తావిస్తూ.. అప్పట్లో ప్రతీ నాలుగైదు రోజులకు రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట అల్లర్లు జరిగేవని, కర్ఫ్యూ విధించాల్సి వచ్చేదని గుర్తుచేశారు.ప్రస్తుతం ఆ పరిస్థితి మారిందని, రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొన్నాయని తెలిపారు. చట్టాలను గౌరవిస్తూ నడుచుకునే వారు లబ్దిపొందుతారని, అతిక్రమించేవారు నరకానికి వెళతారని సీఎం యోగి హెచ్చరించారు. దేశంపై, సనాతన ధర్మంపై లోపలి నుంచి, బయట నుంచి దాడులు జరుగుతున్నాయని.. కొందరు కుట్రలు పన్నుతుంటే, మరికొందరు ఆ కుట్రలలో భాగంగా తమకు తాముగా అమ్ముడుపోతున్నారని యోగి ఆరోపించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు

# గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారు:

రాష్ట్ర బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ చేసిన ప్రసంగం పూర్తిగా డొల్లగా, అవాస్తవాలు, కల్పితాలతో నిండి ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల మ్యానిఫెస్టోకు కొన్ని మెరుగులు దిద్ది చదివినట్లుగా ఉందని, రాష్ట్ర అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి ఎలాంటి దశ, దిశ లేదని ఆమె ఎద్దేవా చేశారు. 19 నెలల పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి పాలనపై విజన్ గానీ, విజ్ఞత గానీ లేవని, సుపరిపాలన, సమతూకం మచ్చుకైనా కనిపించడం లేదని దుయ్యబట్టారు.సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయని షర్మిల విమర్శించారు. రూ. 33 వేల కోట్లతో వాటిని అమలు చేస్తున్నామని చెప్పడం పూర్తిగా బూటకమని అన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు ఇస్తామన్న నిరుద్యోగ భృతి హామీ అడ్రస్ లేకుండా పోయిందని, తల్లికి వందనం కింద 20 లక్షల మంది విద్యార్థులను, అన్నదాత సుఖీభవ కింద 40 లక్షల మంది రైతులను మోసం చేశారని ఆరోపించారు. మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారని, గోడ క్యాలెండర్లు మారుతున్నా జాబ్ క్యాలెండర్ మాత్రం రావడం లేదని విమర్శించారు. కోటి మంది మహిళలకు నెలకు రూ. 1500 ఇచ్చే ఆడబిడ్డ పథకానికి దిక్కులేదని, కానీ 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకు తగ్గించి దానిలో జీవం తీశారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. సంజీవని లాంటి ఆరోగ్యశ్రీని యూనివర్సల్ హెల్త్ పాలసీ పేరుతో చంపేశారని, 1.43 కోట్ల కుటుంబాలకు వైద్యాన్ని అందని ద్రాక్ష చేశారని మండిపడ్డారు. రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు అనేవి అభూత కల్పనలని కొట్టిపారేశారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత అంటూ డ్రామాలు ఆడుతున్నారే తప్ప చేతల్లో అది కనిపించడం లేదని అన్నారు. కిలో రూపాయికి టమాటో, ఉల్లి అమ్ముకుంటున్న రైతులను పట్టించుకోకుండా, మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా ఆదుకున్నామని చెప్పడం దారుణమని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ వైఖరిపైనా షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలు ఓట్లేసి గెలిపించింది ఒక్కరోజు మురిపెం కోసం కాదని, మైకు ఇస్తేనే మాట్లాడతా అని మారం చేయడానికి అసెంబ్లీకి పంపలేదని అన్నారు. జగన్ తన సొంత అజెండాను పక్కనపెట్టి, ప్రజా అజెండాతో సభకు వెళ్లి అధికార పక్షాన్ని నిలదీయాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై, హామీలపై సభావేదికగా పోరాడాలని సూచించారు. శాసనసభకు వెళ్లే దమ్ము, ధైర్యం లేకుంటే జగన్ తన ఎమ్మెల్యేలతో సహా రాజీనామా చేయాలని షర్మిల సవాల్ విసిరారు.

# రహదారుల నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:

మండలంలోనీ వెంకట్రావు పాలెం,త్యాజంపూడి రోడ్డు నిర్మాణ పనులను శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకట్రావు పాలెం నుంచి తూర్పుగోదావరి జిల్లా త్యాజంపూడి వరకు 13 కిలోమీటర్ల పొడవు,ఐదున్నర మీటర్ల వెడల్పు తో రూ.15 కోట్ల అంచనా వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణాన్ని గత ఏడాది ప్రారంభించామని తెలిపారు. ఈ ఏడాది మార్చి 15 కి రోడ్డు నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తుందన్నారు. త్యాజంపూడి వద్ద ఎర్రకాలువ పై బ్రిడ్జి నిర్మాణానికి అనుమతి వచ్చిందని చెప్పారు. ఈ రహదారి నిర్మాణంతో కొమ్ముగూడెం,అనంతపల్లి వెళ్లడానికి మార్గం సుగమమ వుతుందన్నారు. పట్టింపాలెం రోడ్డుకు రూ.14 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే మెయిన్ రోడ్లనిర్మాణం పూర్తవుతుందన్నారు. పరిసర గ్రామ ప్రజలు నిర్మాణ పనులను పర్యవేక్షించి, నాణ్యతా లోపాలు లేకుండా చూసుకోవాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రంలో భారీ అభివృద్ధికార్యక్రమాలు చేపట్టారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ యు శ్రీనివాసరావు, అడపా ప్రసాద్, సిద్ధ వీరన్న, రామ్



లక్ష్మణ్, పేతిన గిరిధర్, అడ్డగర్ల సూరి, మద్దాల మణికుమార్, బైనిపాల ముఖేష్, పసల కొండబాబు పాల్గొన్నారు.

# మానవతా సిద్ధాంతమే దేశ అభ్యున్నతికి మూలం

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:దీన్ దయాళ్లో ఉపాధ్యాయ రూపకల్పన చేసిన ఏకాత్మత మానవతా, అంత్యోదయ సిద్ధాంతాలు భారతదేశం సమగ్ర అభివృద్ధికి మూలమని రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి భోగి రెడ్డి ఆదిలక్ష్మి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ అగ్రనేత స్వర్గీయ దీన్ దయాళు ఉపాధ్యాయ వర్ధంతి ని బుధవారం సాయంత్రం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. ఆదిలక్ష్మి, బిజెపి మీడియా ఇంచార్జ్ నరిసే సోమేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి నివాళులర్పించా రు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఈ దేశానికి ప్రకృతితో మమేకమై మన సంస్కృతి సాంప్రదాయాల సమ్మేళనంతో ఏకాత్మ మతా మానవతావాద సిద్ధాంతమే సమగ్ర అభివృద్ధికి మూలమని పేర్కొన్నారు. పెట్టుబడిదారీ కమ్యూనిజం వంటి విధానాలు దేశ పురోగతికి ఏమాత్రం దోహదపడదని అన్నారు. వాజపాయ్ నుంచి నరేంద్ర మోడీ వరకు సిద్ధాంతాలకు అనుగుణంగా పరిపాలన సాగించి దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. బిజెపి జిల్లా మీడియా ఇన్ చార్జ్ నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ లు మూల స్తంభాలని నివాళు లర్పించారు. దీన్ దయాళు ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మతా మానవతా సిద్ధాంతం అంత్యోదయ విధానం ఈ దేశశీ లో అట్టడుగు ప్రజల వరకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాల నే లక్ష్యంతో కృషి చేశారన్నారు. ఆర్ ఎస్ ఎస్ అగ్రనేతల్లో ఒకరైన అటల్ బిహారీ వాజపాయ్, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనలో దీన్ దయాల్ ఉపాధ్యాయ సిద్ధాంతాలకు అనుగుణంగా దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకట లక్ష్మి మాట్లాడుతూ దేశ ఏకాత్మతో మానవతా సిద్ధాంతం ప్రగతి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ రూపకల్పన చేసిన ఏకాదత్మత మానవతా సిద్ధాంతం అనుగుణంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. ఆయన ఆశయాల సాధనకు అందరూ కృషిచేయాలనీ విజ్ఞప్తి చేశారు. బిజెపి నాయకులు ఇమ్మంది బెనర్జీ మాట్లాడుతూ సిద్ధాంతం



ఈ దేశ ప్రగతికి మూలమన్నారు. కార్యక్రమం లో రామగాని సత్యనారాయణ. పడాల కావ్య రెడ్డి అడపా రమేష్. బీజేపీ జిల్లా యువమోర్చ అధ్యక్షులు పత్స గోపాలకృష్ణ. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వర రావు. ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, కావ్యరెడ్డి, కసిరెడ్డి నాగదుర్గ, ఇమ్మంది బెనర్జీ. ఉపాధ్యక్షులు చెరుకూరి గంగాధర్. లచ్చిరెడ్డి సత్యనారాయణ. చేకూరి బంగార్రాజు. గోకా మహాలక్ష్మి. కడియపు సత్యనారాయణ. కసిరెడ్డి నాగ దుర్గ. ఎన్నేటి వెంకటలక్ష్మి. జి.నారాయణ రావు.మిరియాల కిషోర్ కుమార్ పాల్గొన్నారు

# నిలువెత్తు నిర్లక్ష్యం

## -పిజెఆర్ఎస్ లొ పిర్యాదు చేసినా పట్టించుకోని వైనం

విజేత. పెందుర్తి::గ్రేటర్ విశాఖ టౌన్ ప్లానింగ్ సిబ్బంది లొ నిలువెత్తు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది, కలెక్టర్ కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహించే పి.జే.ఆర్.ఎస్ లొ పిర్యాదు చేసినా,స్వయంగా ప్రజాసమస్యల పరిష్కార వేదిక నుండి అధికారులు సంబంధిత జోన్ టౌన్ ప్లానింగ్ అధికారికి ఈ సమస్యపై చర్యలు తీసుకోవాలని ఆదేసించినా ఆ పిర్యాదు పై కనీసం ధృష్టి పెట్టకపోవడం,కనీసం సచివాలయం స్థాయి సిబ్బంది కి కూడా ఈ పిర్యాదు పై చర్యలు తీసుకోవాలని ఆదేశించకపోవడం,దీన్ని నిలువెత్తు నిర్లక్ష్యం అనకపోతె ఏమంటారు,సతివానిపాలెం, గవరజగ్గయ్యపాలెం, సచివాలయాల పరిదిలొ అనుమతులు లేని భారీ రేకులు షెడ్ లు నిర్మాణం పై పిజేఆర్ఎస్ లో గత సోమవారం పిర్యాదు చేయగా,పిజేఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారి సంబందిత జోనల్ అదికారితొ పోన్ లొ మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించినా జోన్ 8 ఎసిపి పట్టించుకోకపోడంతొ ఆ అనుమతులు లేని నిర్మాణాలు నిరాటంకంగా కొనసాగటంతొ అసలు టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నారా?ఉంటె ఎందుకు అక్రమ నిర్మాణాలను నిలిపె విధంగా చర్యలు తీసుకొలేదని, పలువురు ప్రశ్నిస్తున్నారు, కలెక్టర్ కార్యాలయం నుండి వచ్చిన ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తున్నారంటె,తను బాధ్యత గా ఉద్యోగం చేస్తున్నట్టా లేనట్టా అన్న సందేహం కలుగుతుంది,టౌన్ ప్లానింగ్ లొ సచివాలయం స్థాయిలో పనిచేస్తున్న ప్లానింగ్ సెక్రటరీల నుండి జోనల్ స్థాయి అధికారులు అయినటువంటి టిపిఓ, ఎసిపి స్థాయి అధికారులలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది,గత సోమవారం పిజెఆర్ఎస్ కార్యక్రమంలో జోన్ 6 టిపిఓ కి చార్జ మెమో ఇవ్వాలని పిజెఆర్ఎస్ నోడల్ అధికారికి ఆదేశాలను కలెక్టర్ జారీచేశారు, అయినా మిగతా టౌన్ ప్లానింగ్ అధికారులకు భయమన్నదేలెదు,ఇది నిలువెత్తు నిర్లక్ష్యం కాదా అని జనం ప్రశ్నిస్తున్నారు,ఇకనైనా



ఇటువంటి అధికారులపై కలెక్టర్ స్థాయి అధికారులు చర్యలు తీసుకుంటె గాని టౌన్ ప్లానింగ్ విభాగం ఓ కొలిక్కి రాదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# కూటమిపాలనలో రైతులకు చేయూత.

విజేత రామకుప్పం

రాష్ట్రంలోఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ రైతన్నకు చేయూతనిస్తోందని రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ డైరెక్టర్ మునస్వామి, మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటరమణ, కామరాజు నాయక్, మాజీ మండలాధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, జిల్లా నేత పట్రా నారాయణ పేర్కొన్నారు. బుధవారం వారు రామకుప్పం మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ధరలతో ఇస్తున్న టర్పాలిన్ పట్టలను పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఎన్నికల హామీలు ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్రంలో ప్రజల సంక్షేమం అన్నదాతా సుఖీభవ పథకం కింద విజయవంతంగా పంపిణీ చేశారని. గత ఐదేళ్ల వైకాపా రాక్షస పాలనలో నలిగిపోయిన రాష్ట్ర రైతాంగం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా పోలవరం కృష్ణ గోదావరి నదుల అనుసంధానం కార్యక్రమం వేగవంతంగా చేపట్టి రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు ప్రతి ఎకరాకు సాగునీరు అందించే దిశగా ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సులోచన గురప్ప, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నరసింహులు, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు సీతాపతి, రెస్కో డైరెక్టర్ మనోహర్, ఏఎంసి డైరెక్టర్ పవన్ కుమార్, సింగల్ విండో చైర్మన్ మహమ్మద్ రఫీ, క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి,మండల ముఖ్య నేతలు నందా రెడ్డి,ఉమాపతి, మాజీ ఎంపీటీసీ అల్లి శ్రీను,హనుమంతు, భాస్కర్ ,గణేష్, మండల వ్యవసాయ శాఖ అధికారిణి అమృత, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు






# వైకాపా వీడి తెదేపాలోకి భారీగా చేరికలు

విజేత రామకుప్పం

రామకుప్పం మండలం ఉస్సీగాని పల్లి పంచాయతీలో రాష్ట్ర శాసనమండలి సభ్యుడు ప్రభుత్వ విప్ కడ అడ్వైసింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మరియు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉపాధ్యక్షుడు కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి ఎస్ మునిరత్నం ఆధ్వర్యంలో ఉన్సిగాని పల్లి పంచాయతీకి చెందిన పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున దాదాపు 20 కుటుంబాల వైకాపా నేతలు మరియు కార్యకర్తలు పలువురు ప్రజాప్రతినిధులు మాజీ వాలంటీర్లు తెలుగుదేశం పార్టీలో చేరారు. సందర్భంగా తెదేపాలో కి చేరిన మాజీ వార్డు సభ్యులు పవిత్ర, మాజీ గ్రామ వాలంటీర్లు చంద్రకళ నాగేష్ బాలకృష్ణ తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకి ఆకర్షితులై కుప్పం నియోజకవర్గ అభివృద్ధిలో తాము కూడా భాగస్వాములు కావాలన్నా సంకల్పంతో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం స్వీకరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ మునస్వామి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ,మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సులోచన గుర్రప్ప, మాజీ మండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కామరాజు నాయక్, జిల్లా నాయకుడు పట్రా నారాయణ,యూనిట్ ఇంచార్జ్ మాజీ సర్పంచ్ రామమూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ నాగభూషణం కో క్లస్టర్ శంకర్ చలం మాజీ సర్పంచ్ జయశంకర్, పంచాయతీ ముఖ్య నేతలు మనీష్, మహేంద్రనాయుడు, సుభాష్ రామలింగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కిల్ ఇన్స్పెక్టర్.జీ. చంద్రబాబును కలసిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ టి.అంజినయ్య

ఎమ్మిగనూరు ఫిబ్రవరి 11

కర్నూలు జిల్లా గోనెగండ్ల మండల సర్కిల్ ఇన్స్పెక్టర్లీ సీఐ .జీచంద్రబాబు.నిమర్యాదపూర్వ భేటీ అవ్వడం జరిగింది.ఈ మర్యాద పూర్వక భేటీలో రాష్ట్ర డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టిన తర్వాత లేదా సాధారణ పర్యటనలో భాగంగా అంజినయ్య స్థానిక పోలీస్ అధికారులను కలిసి, మానవ హక్కుల పరిరక్షణ మరియు సామాజిక అంశాలపై చర్చించారు. పోలీస్ శాఖ మరియు మానవ హక్కుల సంఘాల మధ్య సమన్వయాన్నిపెంపొందించడం ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడటం మరియు మండల పరిధిలో శాంతి భద్రత ల దృష్ట్యా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా ప్రజలకు స్నేహభావంతో కలసి వారి సమస్యలు త్వరగా పరిష్కరించాలనిఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఆం.ప్ర రాష్ట్ర డైరెక్టర్ టి.అంజినయ్య డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి.అంజినయ్యతో పాటు ఫెడరేషన్కు చెందిన ఇతర స్థానిక ప్రతినిధులు కూడా పాల్గొని సిఐ +.చంద్రబాబు కి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సార్వత్రిక సభలో పాల్గొనాలని ఉద్యోగ సంఘాలకు సిఐటియు పిలుపు

### పత్తికొండ మండల ప్రధాన కార్యదర్శి ఎం.రవిచంద్ర....

పత్తికొండ

పత్తికొండ:పత్తికొండ పట్టణంలోని కస్తూరిబా పాఠశాల ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పోస్ట్ ఆఫీస్ ఉద్యోగులకు సొసైటీ ఉద్యోగులకు సిఐటియు పత్తికొండ మండల ప్రధాన కార్యదర్శి ఎం రవిచంద్ర బుధవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయడం గ్రామీణ ఉపాధి చట్టాన్ని పథకంగా మార్చి నిర్వీర్యం చేయడంపై విత్తన చట్టాన్ని రద్దు చేయడం ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయకూడదని సమాన వేతనం 26,000 స్కీమ్ వర్కర్లకు వర్తించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు 12న జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ స్కూల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పోస్ట్ ఆఫీస్ ఉద్యోగులు సొసైటీ ఉద్యోగులు రై సంఘం నాయకుడు రాజుల కారన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

## -మంత్రి సోదరుడు శివప్రసాద్



రేపల్లె

రేపల్లె రూరల్ మండలం గుడ్డికాయలంక గ్రామంలో జల్ జీవన్ మిషన్ గ్రాంట్ ద్వారా వాటర్ ట్యాంక్ నిర్మాణానికి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివ ప్రసాద్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, రేపల్లె నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మత్తి భాస్కర రావు తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, రేపల్లె రూరల్ మండల జనసేన అధ్యక్షులు రేపల్లె జానకిరామయ్య, యరగళ్ళ శ్రీనివాసరావు, యరగళ్ళ వీరయ్య, దాసరి ముని సుబ్బారావు గ్రామ ప్రజలు..పాల్గొన్నారు

# వంతెన పునర్నిర్మాణానికి నిధులు ఇవ్వండి

## -ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు బొలిశెట్టి విజ్ఞప్తి

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం ప్రధాన కూడలి పోలీస్ ఐలాండ్ వద్ద ఉన్న రహదారులు, భవనముల శాఖకు చెందిన పాత వంతెనను పునర్ నిర్మించడానికి నిధులు కేటాయించాలని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కోరారు. అమరావతిలోని శాసనసభ కార్యాలయంలో బుధవారం ఆయన పవన్ కళ్యాణ్ ను కలిశారు. తాడేపల్లిగూడెం కాలువగట్టు రోడ్ లో ఉన్న గూడ్స్ షెడ్ కు వెళ్లే వాహనాలకు ఈ వంతెన ప్రధాన మార్గమని ఆయన అన్నారు. బ్రిటిష్ కాలం నాటి 85 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ వంతెన శిథిలావస్థలో ఉన్న కారణంగా వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడిందని చెప్పారు. రైల్వే గూడ్స్ షెడ్ కు వెళ్లే ఎరువులు, బియ్యం ఎగుమతులు దిగుమతులకు భవిష్యత్తులో ఇబ్బందు రాకుండా వంతెనను పునర్ నిర్మించాలని కోరారు. దీనిపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖ దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు.



# ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి ఉగాదికి గృహప్రవేషాలు చేయాలి

## - ఎంపిడిఓ లతీఫ్ ఖాన్

రామసముద్రం పిబ్రవరి 11 విజేత

రామసముద్రం మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ సిబ్బంది తో బుధవారం ఎంపిడిఓ సమావేశం నిర్వహించారు. సిబ్బంది తో ఆయన మాట్లాడుతూ గ్రామంలో కొత్తగా మంజూరైన ఇళ్ల ను త్వరగా పూర్తి చేయాలని ప్రతి ఒక్కసిబ్బంది ఇల్లు మంజూరైనా గ్రామాల్లోకి వెళ్లి ఇంటిని పరిశీలించి త్వరగా ఇంటి పనులను ముగించి ఉగాది కి ఇళ్ల గృహప్రవేషాలు జరగాలని వారికి తెలియజేయాలన్నారు. ముఖ్య మంత్రి ప్రతిష్టత్మాకంగా తీసుకున్నారని సిబ్బందికి తెలియజేసారు. ఈ సమావేశం లో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, హౌసింగ్ అధికారిని రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.



# జగన్‌ను ఎందుకు ప్రశ్నించలేదు

## -వైసీపీ కాపు నేతలను నిలదీసిన ఎమ్మెల్యే బొలిశెట్టి



విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: గతంలో చంద్రబాబు ప్రభుత్వం కాపులకు రిజర్వేషన్ అవ్వాలంటే తీర్మానం చేసి కేంద్రాన్ని పంపితే తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం ఆ తీర్మానాన్ని వ్యతిరేకించి కాపులకు రిజర్వేషన్లు అవసరం లేదని చెప్పినప్పుడు ఆ పార్టీలోని కాపు నేతలు ఎందుకు స్పందించలేదని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రశ్నించారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో భారతీయ కాపు సేన నాయకులు వెంకటేశ్వర బృందం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. కాపులకు రిజర్వేషన్ ఇవ్వాలని కూటమి ప్రభుత్వాన్ని కోరుతూ ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాపులకు అన్ని రకాలుగా ద్రోహం చేసిన జగన్తో ఉన్న వైసిపి కాపు నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. వారి ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా మాట్లాడిన కాపు ద్రోహి అంబటి రాంబాబును మహానేత రంగాతో పోల్చడం తగదని నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది అన్నారు. ఈ ఘటన కాపుల పట్ల వైసిపి వైఖరిని వెల్లడిస్తుందని విమర్శించారు. ఐదేళ్లుగా వైసీపీలో ఉన్న కాపు ఎమ్మెల్యేలు గానీ ఎందుకు నోరెత్తలేదని ఆయన ప్రశ్నించారు. కాపుల్లో పేదలు అధిక సంఖ్యలో ఉన్నారని వారి కోసం పోరాటం చేయడం తప్పు కాదు అన్నారు. కూటమి ప్రభుత్వ చేస్తున్న మంచిని గుర్తించకుండా లేనిపోనివి లేనిపోనివి కల్పించి పవన్ పై బురద చల్లడం సరికాదన్నారు. కాపు సంఘాలు బోర్డులు పట్టుకుని జైలు కెళ్ళి అంబటిని సమర్థించడం తప్పన్నారు. కాపుల సంక్షేమం కోసం ప్రభుత్వానికి కాపు సంఘాలు అండగా నిలవాలని ఆయన కోరారు. గతంలో జగన్ ప్రభుత్వం చేసిన దూకుడు వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్షీణించిందని అయినప్పటికీ కాపుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భారతీయ కాపు సేన జాతీయ మహిళా అధ్యక్షురాలు వన్నెం రెడ్డి భవానీ, రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర గణేష్ కుమార్, రాష్ట్ర ప్రోటోకాల్ కన్వీనర్ గారి శ్రీ సాయి శివ దుర్గ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుంటముక్కల వీరభద్రరావు, పశ్చిమగోదావరి జిల్లా మహిళా అధ్యక్షురాలు నార్ని వాణి, నర్సాపురం నియోజకవర్గ పట్టణ మహిళా అధ్యక్షురాలు కనకం సత్యవాణి, పాలకొల్లు నియోజకవర్గం ఎలమంచిలి మండలం, గుంపరు అధ్యక్షులు జడ్డు శ్రీనివాస్ పాల్గొన్నారు



# జన సైనికుడు కుటుంబాన్ని పరామర్శించిన జన సైనికులు

విజేత దేవరపల్లి;

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి యాంట్రపాటి రాజు తల్లి ఇటీవల కాలంలో మృతి చెందారు నల్లజర్ల మండలం. నబి పేట గ్రామంలో వారి స్వగృహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

ఈ కార్యక్రమం లో దేవరపల్లి గ్రామ జనసేన పార్టీ గౌరవ అధ్యక్షులు పసుపులేటి ప్రసాద్ , దేవరపల్లి గ్రామ అధ్యక్షులు కంబాల సత్తిబాబు గోపాలపురం నియోజకవర్గం మహిళా నాయకురాలు దిరిసిన ఫాతిమా రాణి ,కళ్ళే నాగేశ్వరరావు ,మండల నాయకులు బల్ల రాము , టీవీఎస్ ఎన్ రెడ్డి., దేవరపల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి బాలు గౌరీపట్నం అధ్యక్షులు రాము కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్టాండ్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి





విజేత, శ్రీశైలం:

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైలానికి భారీగా తరలివస్తున్న భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం శ్రీశైలంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్సుల ఫ్రీక్వెన్సీ, రాకపోకల సమయాలు, వివిధ ప్రాంతాలకు బయలుదేరే బస్సుల షెడ్యూల్ తదితర అంశాలపై ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్‌లో బస్సులు సమయపాలన పాటిస్తున్నాయా లేదా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుతున్నాయా అన్న విషయాలను ప్రయాణికులతో నేరుగా ముఖాముఖి మాట్లాడి తెలుసుకున్నారు. భక్తులకు స్పష్టమైన సమాచారం అందించేందుకు బస్టాండ్‌లో సమర్థవంతమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి, ఏ బస్సు ఏ ప్లాట్‌ఫారమ్ వద్దకు వస్తుందో, ఏ సమయానికి బయలుదేరుతుందో నిరంతరం ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రద్దీ సమయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, భక్తులు ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. అలాగే ప్రయాణికులకు కూర్చునే సదుపాయాలు తగినంతగా ఉన్నాయా లేదా, పారిశుధ్య పరిస్థితి ఎలా ఉందో, టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా జరుగుతోందా లేదా అన్న విషయాలను పరిశీలించారు. బస్టాండ్‌లో ఫ్యాన్లు సక్రమంగా పనిచేయాలనీ, త్రాగునీటి సదుపాయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా, అవసరమైతే అదనపు బస్సులు నడపాలని, రాత్రి వేళల్లో కూడా సేవలను బలోపేతం చేయాలని ఆర్టీసీ అధికారులకు కలెక్టర్ సూచించారు.



# టిడిపి నాయకులను పరామర్శించిన జనసేన నాయకులు

విజేత దేవరపల్లి:

దేవరపల్లి టీడీపీ నాయకులు యాగంటి వెంకటేశ్వర రావు. యాగంటి శ్రీనివాస్ యాగంటి, సాయి బాబు తల్లి యాగంటి నారాయణమ్మ ఇటీవల కాలంలో స్వర్గస్తులయ్యారు. జనసేన నాయకులు నారాయణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ,పరామర్శించారు. ఈ కార్యక్రమం లో గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి సువర్ణ రాజు , గ్రామ గౌరవ అధ్యక్షులు పసుపులేటి ప్రసాద్ , అధ్యక్షులు కంబాల సత్తిబాబు ఉపాధ్యక్షులు కొడమంచిలి శ్రీను , మండల నాయకులు చప్పటి శివ , మాధవరపు వెంకటేశ్వర రావు , దాసరి శేషరావు , గ్రామ ప్రధాన కార్యదర్శి జాజిమొగ్గల శ్రీనివాస్ , ఉప ప్రధాన కార్యదర్శి అడబాల మణికంఠ తదితరులు పాల్గొన్నారు

# ఊరి బడిని కాపాడుకుందాం పోస్టర్ ఆవిష్కరణ

విజేత,ప్యాపలి:



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు యూటీఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూటీఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ పిలుపునిచ్చారు. ఫిబ్రవరి నెల నుంచి బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో యూటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక ఎన్‌రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించాలని ఆయన అన్నారు. ఎక్కువ మంది విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్చేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పాఠశాలల అనంతరం ఎంఆర్‌సీ కార్యాలయంలో అబ్దుల్ లతీఫ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ ప్యాపలి మండల అధ్యక్షులు రాజేంద్ర, సహాధ్యక్షులు నాగమణి, జిల్లా కౌన్సిలర్లు షేక్షావలి, అమీర్ బాషా, బాషా, అస్మా బేగం, శ్రావణి, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా సమ్మె కరపత్రాల విడుదల



విజేత,ప్యాపిలి:

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో విడుదల చేశారు. పట్టణ కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షతన, మండల కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 21-11-2025 నుంచి అమలులోకి వచ్చిన లేబర్ కోడ్స్‌తో 29 కార్మిక చట్టాలు రద్దయ్యాయని, కార్మికుల హక్కులు హరించబడుతున్నాయని విమర్శించారు. కార్పొరేట్ ఒత్తిడితో కేంద్ర ప్రభుత్వం ఈ కోడ్స్‌ను అమలు చేసిందని ఆరోపించారు. విద్యుత్, విత్తనాల సవరణ బిల్లులను కూడా ఆమోదించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు ఫిబ్రవరి 12 సమ్మెలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోవిందు, శ్రీనివాసులు, రమేష్, పెద్ద శీను, ఓబులేసు, ఖలీల్, పులి, చింతలకొండ శీను తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నులు సకాలంలో చెల్లించండి గ్రామాభివృద్ధికి తోడ్పడండి:

## -పంచాయతీ కార్యదర్శి ఎల్. ముత్యాలు


అక్షర విజేత మెంటాడ:



ఇంటి పన్నును సకాలంలో చెల్లించడం ఒక ముఖ్యమైన సామాజిక బాధ్యత అని జి.టి.పేట పంచాయతీ కార్యదర్శి ఎల్. ముత్యాలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల ప్రజల సహకారంతోనే సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ సదుపాయాలు, వీధి దీపాలు, శుభ్రత మరియు పారిశుధ్య కార్యక్రమాలు, ప్రజా సౌకర్యాలు గ్రామ అభివృద్ధి వంటి పనులు ప్రజలు చెల్లించే ఇంటి పన్నుల ద్వారానే నిర్వహించబడుతున్నాయని వివరించారు. పన్నులు సకాలంలో చెల్లించకపోతే అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతుందని ఆయన సూచించారు. అందువల్ల గ్రామస్తులు ఆలస్యం చేయకుండా తమ ఇంటి పన్నులను చెల్లించి, మంచి పౌరులుగా తమ బాధ్యతను నిర్వర్తించాలని ఆయన కోరారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని పంచాయతీ కార్యదర్శి ఎల్. ముత్యాలు స్పష్టం చేశారు.

# కే.ఆర్. మురహరిరెడ్డికు జన్మదిన శుభాకాంక్షలు

ఎమ్మిగనూరు ఫిబ్రవరి 11యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కె.ఆర్. మురహరి రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వర్షం రిపోర్టర్.ప్రసాద్.ఎమ్మిగనూరు పట్టణంలోని వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించిన జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాల నడుమ జరిగాయి. ఈ వేడుకలకు హాజరైన విలేకరులు సమక్షంలో కేక్ కటింగ్.లో పాల్గొనీ పుష్పగుచ్చాల అందిస్తున్నవిలేకరులు కె ఆర్ మురహర రెడ్డి కు హ్యాపీబర్త్ డే విషెస్ చెప్పుతూ జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు మండలం, కె.ఆర్.మురహరి రెడ్డికు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పార్టీ బలోపేతానికి మరియు ప్రజాసేవకు శ్రీ మురహరి రెడ్డి చేస్తున్నసేవలుఅభినందనీయంఅనికొనియాడారు. భవిష్యత్తులో మరింత ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో ప్రజల మధ్య సేవలను విస్తరించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకలు ఆత్మీయత, స్నేహభావం, ఉత్సాహంతో మరింత వైభవంగా జరిపారు





# భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భారత్–అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఒప్పందం దేశ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అని, దీని ద్వారా దేశాన్ని, 'భారత మాత'ను అమెరికాకు అమ్మేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం కేంద్ర బడ్జెట్‌పై జరిగిన చర్చలో పాల్గొన్న రాహుల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు.

విదేశీ క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లకు పన్ను రాయితీలు ఇవ్వడంపై రాహుల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. “ఆర్థిక మంత్రి నవ్వుతున్నారు, ఆమెకు నవ్వడం అంటే చాలా ఇష్టం. పెద్ద టెక్ కంపెనీలకు 20 ఏళ్ల పాటు పన్ను మినహాయింపు ఇచ్చారు. మన డేటాతో మీరు చేసిందేమిటి?“ అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ వాణిజ్య ఒప్పందం కింద టారిఫ్‌లలో చేసిన మార్పులు ఏకపక్షంగా అమెరికాకు మేలు చేసేలా ఉన్నాయని రాహుల్ ఆరోపించారు. “మొదట్లో మనపై సగటు టారిఫ్ 3 శాతం ఉండేది, ఇప్పుడు అది 18 శాతానికి పెరిగింది. అంటే ఆరు రెట్లు ఎక్కువ. అమెరికా నుంచి దిగుమతులు 46 బిలియన్ డాలర్ల నుంచి 146 బిలియన్ డాలర్లకు పెరుగుతాయి. కానీ మనకు వాళ్లు ఎలాంటి హామీ ఇవ్వలేదు. మనం మాత్రం వారికి కట్టుబడి ఉండాలి. వాళ్లపై మన టారిఫ్ 16 శాతం నుంచి సున్నాకి తగ్గింది, మనపై మాత్రం వాళ్ల టారిఫ్ 3 నుంచి 18 శాతానికి పెరిగింది“ అని ఆయన గణాంకాలతో వివరించారు. ఈ ఒప్పందం వల్ల దేశంలోని టెక్స్‌టైల్ పరిశ్రమ పూర్తిగా నాశనమవుతుందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. “అమెరికా బంగ్లాదేశ్‌పై సుంకాన్ని సున్నా శాతానికి తగ్గించింది, కానీ భారత్‌పై 18 శాతం విధిస్తోంది. మన టెక్స్‌టైల్ పరిశ్రమదారులు ఏం చేయాలి? వాళ్ల పోటీదారు బంగ్లాదేశ్. వాళ్లు అమెరికా కాటన్‌ను దిగుమతి చేసుకుంటే సున్నా డ్యూటీ. దీంతో మన టెక్స్‌టైల్ పరిశ్రమ పూర్తిగా నాశనమైపోతుంది“ అని అన్నారు.
, ఈ ఒప్పందం దేశ ఇంధన స్వాతంత్ర్యాన్ని దెబ్బతీస్తుందని రాహుల్ ఆరోపించారు. “ఇకపై మనం ఏ దేశం నుంచి చమురు కొనాలో అమెరికా నిర్ణయిస్తుంది, మన ప్రధానమంత్రి కాదు. వాళ్లు మనల్ని పర్యవేక్షిస్తారు. అమెరికాకు నచ్చని దేశం నుంచి భారత్ చమురు కొంటే, మనపై టారిఫ్‌లతో శిక్ష విధిస్తారు“ అని విమర్శించారు. రైతుల ప్రయోజనాలను కూడా ప్రభుత్వం కాలరాస్తోందని, “పేద రైతులను అణచివేయడానికి తలుపులు తెరిచారు“ అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విమర్శల తీవ్రతను పెంచుతూ, “మీరు భారతదేశాన్ని అమ్మేశారని నేను చెబుతున్నాను. దేశాన్ని అమ్మడానికి మీకు సిగ్గుగా లేదా? మన తల్లి భారత్ మాతను అమ్మేశారు“ అని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి ఒత్తిడితోనే ఈ ఒప్పందానికి అంగీకరించారని ఆయన ఆరోపించారు. రాహుల్ వ్యాఖ్యలు లోక్‌సభలో తీవ్ర దుమారం రేపాయి.

# రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ గాడిన పడింది

ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ ప్రక్రియ పక్కాగా గాడిన పడిందని, ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ జాగ్రత్తతో కూడిన ప్రాధాన్యతలు, సంస్కరణల ద్వారా రాష్ట్రం వృద్ధి పథంలోకి తిరిగి వస్తోందని గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అన్నారు. బుధవారం నాడు బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా శాసనసభ, శాసనమండలి ఉభయ సభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత 21 నెలల్లో ప్రభుత్వం మౌలిక సంస్కరణలను పూర్తి చేసిందని, అన్ని రంగాల్లోనూ స్పష్టమైన ఫలితాలు కనిపిస్తున్నాయని తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ద్వారా రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను ప్రజలు తమ ప్రభుత్వానికి అప్పగించారని గవర్నర్ గుర్తుచేశారు. “గత కొన్నేళ్ల ఆర్థిక ఒత్తిడి తీవ్ర అసమతుల్యతలను సృష్టించింది. అనేక రంగాల్లో గణనీయమైన అప్పులు పేరుకుపోయాయి. అయినా, ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి, రుణ వ్యయాలను తగ్గించడానికి, విశ్వసనీయతను తిరిగి సంపాదించడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంది. స్వర్ణాంధ్ర దార్శనికతతో ముందుకు సాగుతున్నాం“ అని ఆయన వివరించారు. ప్రభుత్వ ప్రయత్నాల ఫలితంగా రాష్ట్ర ఆర్థిక పనితీరు మెరుగుపడిందని గవర్నర్ తెలిపారు. “2025-26 మొదటి ముందస్తు అంచనాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (+ూణూ) గత ఏడాది రూ.15.91 లక్షల కోట్ల నుంచి రూ.17.62 లక్షల కోట్లకు పెరిగింది. ఇది 10.75 శాతం నామమాత్రపు వృద్ధి రేటును సూచిస్తోంది. రాష్ట్ర తలసరి ఆదాయం గతేడాది రూ.2.66 లక్షల నుంచి రూ.2.95 లక్షలకు పెరిగింది. వ్యవసాయ రంగంలో 7.83 శాతం, పరిశ్రమల రంగంలో 9.53 శాతం, సేవల రంగంలో 12.94 శాతం వృద్ధి సాధించాం“ అని ఆయన గణాంకాలతో సహా వివరించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన దుష్పరిపాలనపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు ఏడు శ్వేతపత్రాలను విడుదల చేసినట్లు గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రజాధనం దుర్వినియోగం, పోలవరం ప్రాజెక్టును పట్టాలు తప్పించడం, విద్యుత్ రంగం విధ్వంసం, సహజ వనరుల దుర్వినియోగం, అవినీతిమయమైన ఎక్సైజ్ విధానాలు, శాంతిభద్రతల క్షీణతతో పాటు భవిష్యత్ రాజధాని అమరావతిని నాశనం చేసే లక్ష్యంతో చేసిన మూడు రాజధానుల ప్రతిపాదన వంటి అంశాలను ఈ శ్వేతపత్రాల ద్వారా ప్రజల ముందు ఉంచామన్నారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే 'సూపర్ సిక్స్' హామీలను నెరవేర్చడంపై దృష్టి సారించామని, క్రమంగా పాలనను పునరుజ్జీవనం నుంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లామని గవర్నర్ తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ అనే జాతీయ ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రాన్ని 'సంపన్న, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన'దిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ పరివర్తన యజ్ఞంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. మన బలంపై విశ్వాసంతో, ఐక్య లక్ష్యంతో ఏపీ ముందుకు సాగుతోందని, ప్రతి పౌరుడూ గౌరవంగా, అవకాశాలతో జీవించే భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# శీర్షిక:–మనిషి ప్రయాణం

కోడుమూరు ఆది మానవుని
రాతియుగం నుండి
నేటి సాంకేతిక యుగం వరకు
మనిషి ప్రయాణం అద్భుతమైన
మార్పులకు లోనై
నింగి నుండి నేల వరకు
మనిషి కృత్తిమ మేధస్సుతో,ఆలోచనతో
ఎదుగుతున్నాడు!

నిశ్శబ్ద జీవనశైలి నుండి
యాంత్రిక డిజిటల్ యుగం వరకూ
మానవ జీవితంలో ఎన్నో
పలు విప్లవణాత్మకమైన మార్పులు
చెందుతూ
ప్రకృతిని జయించి
సాంకేతికతకు బానిసై
తన తెలివితేటలతో
కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తున్నాడు!

ఆనాడు పచ్చని చేలు
పశువుల పాడి
పగలే పండుగ,రేయి నిద్ర
అనుబంధాల హారం
నేడు కాంక్రీట్ అడవి
యంత్రాల మోత
డిజిటల్ తెరపై బ్రతుకు జాతర
వేలెత్తితే చాలు
ప్రపంచం చేతిలో
మట్టి వాసనపోయి
ప్లాస్టిక్ వచ్చి
మనుషుల దూరం పెరిగి
కాలం వేగమై
పరుగులు తీస్తూ
ఆనాటి తరాల జ్ఞాపకాలన్నీ
నేడు ప్రశ్నలుగా మిగిలిపోయాయి!

రాతిని ఆయుధంగా మార్చిన చేతులు
తర్వాత నాగలిని పట్టుకున్నాయి
నిప్పురాజేసిన చేతులు
నేడు అణుశక్తిని నియంత్రిస్తున్నాయి
కాలినడక నుండి విమానం వరకూ
గుహ నుండి ఆకాశహర్మ్యాల వరకూ
సంచార జీవనం నుండి
స్థిర నివాసం వరకూ
భాష లేని కాలం నుండి
అక్షరాల ప్రపంచం వరకూ
మనిషి పరిణామం
ఒక మహాకావ్యం!

పాలేరు నుండి సాఫ్ట్ వేర్ కు
పల్లెటూరు నుండి స్మార్ట్ సిటీకి
సాగిపోయింది మానవ ప్రయాణం
కాలం ఆగలేదు
మార్పు తప్పలేదు
తరతరాలుగా తగలబడిపోతున్న
ఈ సాంకేతిక మార్పు
పురోగమనమనాలో..?
తిరోగమనమనాలో..??
అర్థం కానున్నది!



రచన
కె.వెంకటేశ్వర్లు
తెలుగు పండిట్
బురాన్ దొడ్డి (గ్రామం)
సి.బెళగల్
కర్నూలు

---

# నిజాయతీ ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి

## వైసీపీకి ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన....-బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత....

## ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే....

అమరావతి ఫిబ్రవరి..11
అమరావతి:వైసీపీ నాయకులకు నిజాయతీ ఉంటే సమస్యలపై అసెంబ్లీకి వచ్చి చర్చించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. బుధవారం నుంచి ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో ఆమె సహసర సభ్యులతో కలసి పాల్గొన్నారు. ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం తర్వాతా ఎన్టీఏ శాసనసభా పక్ష సమావేశంలో సహచర సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అంతకముందు అసెంబ్లీ లాబీలో మంత్రి నారా లోకేష్ గారితో మహిళా ఎమ్మెల్యేలు కలిసి పలు అంశాలపై చర్చించుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ అసెంబ్లీలో ఎలా వ్యవహరించాలన్న దానిపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచనలు చేశారన్నారు. వైసీపీ నాయకులు అసెంబ్లీకి ఇలా వచ్చి అలా వెళ్లిపోవడం సరైంది కాదన్నారు. తిరుమల లడ్డూ సహా ఏ అంశమైనా సరే వారిలో



నిజాయతీ ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలన్నారు. ప్రజా సమస్యలపై చర్చించే అంశంలో ఈ ప్రభుత్వం ఎప్పటికీ ముందుంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# దీన దయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళులు



రేపల్లె
భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులలో ఒకరైన పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గం రేపల్లె పట్టణంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు వాకా శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో రేపల్లెలో జరిగింది. వీరు ఏకాత్మత మానవతావా దాన్ని సిద్ధాంతికరించారు. ఈ కార్యక్రమం వాకా శివరాం ప్రసాద్ పట్టణ అధ్యక్షుడు, అన్నం సాయి ప్రసాద్ జిల్లా సెక్రెటరీ,విహెచ్ కిషోర్,మొద్దు సురేష్ ప్రధాన కార్యదర్శి,బేతపూడి వెంకటేశ్వరరావు,పిన్ని సాంబశివరావు బోయిన ఉయ్యూరు,సైకశీ రాజు, సుగ్గల సుందరయ్య తదితరులు పాల్గొన్నారు

# తిరుపతి దేవస్థానం మాజి ట్రస్ట్ బోర్డు సభ్యులు అయినా వై.సీతారామరెడ్డి 25 వేలు విరాళం

మంత్రాలయం ఫిబ్రవరి 11: మంత్రాలయం మండల కేంద్రమైన కౌతాళం లో శివప్ప నగర్ లో ఎరుకల కుల దైవమైన కోరువ అంజమ్మ దేవి దేవాలయానికి కౌతాళం మండల వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ శ్రీ దేశాయి ప ప్రహ్లాద ఆచారి గారు సహకారంతో మరియు తిరుమల తిరుపతి దేవస్థాన మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు వై సీతారామ రెడ్డి వెంటనే 25 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్దినకర్ వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి ఉపసర్పంచ్ సక్రి తిక్కయ్య హై స్కూల్ మాజీ చైర్మన్ వడ్డే రామ మండల నాయకులకు సత్యప్ప స్వామి రాజనగర్ క్యాంప్ వెంకటరామరాజు వార్డ్ మెంబర్ రామకృష్ణ సమ్మద్ మరియు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# మొదటి రోజు బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగం సభలో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం
లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్ధి దిశ, సంక్షేమ పథకాల అమలు, పరిపాలనలో పారదర్శకత, ఆర్థిక పురోగతి వంటి కీలక అంశాలపై ఆయన తన ప్రసంగంలో వివరణాత్మకంగా ప్రస్తావించారు. ఈ సభకు ముఖ్యమంత్రి మంత్రివర్గ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తో పాటు హాజరైన పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు

# బిసి వర్గాల ఆత్మీయ సోదరుడు - రవన్న



శ్రీకాళహస్తి.
గత వైసిపి అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాడిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు, శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ వైస్ ఛైర్మన్,వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్,బిసి వర్గాల ఆత్మీయ సోదరుడు మిన్నల్ రవి అన్నకు తెలుగు తమ్ముళ్ళు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రతీ ఒక్క కార్యకర్తను తన సొంత కుటుంబ సభ్యులుగా భావించి,అందరిలో ఒకడిగా ఉంటూ, అందరి కోసం తాను అన్నట్లు నిరంతరం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులను సమన్వయ పరచే వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక పూసల వీధిలో అతని చేతుల మీదుగా కేక్ కట్ చేయించి,దుశ్శాలువాతో తెలుగు తమ్ముళ్ళు ఘనంగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతి కోసం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలని కోరారు. అలాగే ఎన్నికల ప్రచారంలో ప్రకటించినట్లుగానే సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,బీమాల భాస్కర్ ముదిరాజ్, డి.వి.నారాయణ,వజ్రం కిషోర్,చిల్లకూరు మణి,కోట చంద్రశేఖర్,హరి,ముని రెడ్డి,షేక్ మహబూబ్ బాషా,సయ్యద్ చాంద్ బాషా, గాజుల భగత్,పూల శేఖర్,షేక్ ఖాదర్, చందు,గంగనపల్లి రమేష్,కృష్ణమూర్తి, సయ్యద్ ఆదిల్,ప్రభాకర్,సులేమాన్, పోలూరు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.